క్లుప్తంగా

తాగునీటికి ఇబ్బంది కలగకుండా చర్యలు



పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్లు

సుల్తానాబాద్: తాగునీటికి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత, కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు. ఆదివారం మానేరు వాగులో పైప్‌లైన్ పనులను కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. పట్టణ ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గుర్రాల శ్రీనివాస్, నాయకులు బాపూరావు, రాజు, సిబ్బంది ఉన్నారు.

రహదారులకు ప్రాధాన్యం

సుల్తానాబాద్: రహదారులకు ప్రధాన ప్రాధాన్యం ఇస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత అన్నారు. పట్టణంలోని ఆరోవార్డులో ఆదివారం సీసీరోడ్డు పనులను వార్డు కౌన్సిలర్ కోట్ల వర ప్రదీప్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వర ప్రసాద్, అన్వర్, ముబారక్, నూరుద్దీన్, ఖలీల్, మల్లయ్య, రావు, మధు, హైదర్ పాల్గొన్నారు.

కుట్టుశిక్షణ కేంద్రం ప్రారంభం



ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్

జ్యోతినగర్: మహిళలు స్వయం ఉపాధితో రాణించాలని ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు మూడో డివిజన్ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ కాలనీలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. బీఆర్‌ఎస్ నాయకులు కంది చంద్రయ్య, కుమ్మరి శారద పాల్గొన్నారు.

దళితుల్లో రాజకీయ చైతన్యం రావాలి

మంథని: దళితుల్లో రాజకీయ చైతన్యం రావాలని ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక నాయకుడు బైరి వెంకటేశ్ అన్నారు. ఆదివారం మంథనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 23లక్షల మంది జనాభా ఉన్న ఉపకులాలు రాజకీయంగా చైతన్యం లేకపోవడం, అభివృద్ధి ఫలాలు అందకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సరైన న్యాయం చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు గడ్డం మారుతి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బాణాల రాజారామ్ ఉన్నారు.

మహిళల భద్రత కోసమే షీటీం



మాట్లాడుతున్న మల్లారెడ్డి

జ్యోతినగర్: మహిళల భద్రత కోసమే షీటీంలు ఏర్పాటు చేసినట్లు షీటీం సభ్యుడు, ఏఎస్సై మల్లారెడ్డి అన్నారు. ఆదివారం ఎన్టీపీసీ రామగుండం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మీసేవ కేంద్రం ఎదుట ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాట్సాప్ నంబర్ 63039 23700కు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర సమయంలో కూడా ప్రజల సేవకు అందుబాటులో ఉంటామని తెలిపారు. మహిళలను వేధించినా, అసభ్యకరంగా ప్రవర్తించినా, అశ్లీల చిత్రాలు పంపినా వెంటనే సంబంధిత వాట్సాప్ నంబర్‌కు తెలియజేస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో షీటీం సభ్యులు స్నేహలత, మహిళలు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుకోసం చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఉల్లి మొగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2021లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 22ను ఇప్పటివరకు గెజిట్ చేయకుండా కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారని ఆరోపించారు. 9న హైదరాబాద్‌లోని లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాలో అలాగే 13, 15వ తేదీల్లో కోల్ బెల్ట్ ఏరియాలోని ఎమ్మెల్యేల ఇంటి ఎదుట చేపట్టనున్న ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్ని జయప్రదం చేయాలని కోరారు.

పదిరోజుల్లో ట్రయల్ రన్‌కు సన్నాహాలు

- చురుకుగా సాగుతున్న ఎస్సారెస్పీ లింక్ కాలువ పనులు
- నందిమేడారం రిజర్వాయర్ నుంచి డీ–83బి కెనాల్ వరకు తుది దశలో పనులు
- ఆయకట్టు 10,500 ఎకరాలకు సాగునీరు



లింక్ కాలువ వద్ద వేగంగా నిర్మాణ పనులు

ధర్మారం: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం నిర్మిస్తున్న ఎస్సారెస్పీ డీ–83బి లింక్ కాలువ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. మరో పదిరోజుల్లో మేడారం రిజర్వాయర్ నుంచి డీ–83బి కెనాల్‌లోకి నీటిని తరలించేందుకు ట్రయల్ రన్ చేయనున్నారు. ఆ దిశగా సంబంధిత కాంట్రాక్టర్‌తో ఇంజినీరింగ్ అధికారులు పనులు చేయిస్తున్నారు. ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామశివారు నుంచి ప్రారంభమయ్యే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు డీ–83బీ కెనాల్ ద్వారా ధర్మారం, వెల్గటూర్, ఎండపల్లి మండలాల రైతులకు సాగునీరు అందుతుంది. అయితే వెల్గటూర్ చివరి ఆయకట్టు రైతులకు ఎస్సారెస్పీ నీటి సరఫరాలో జరిగే ఆటంకాలతో రైతులకు సాగునీరు అందడం లేదు. దీంతో మంత్రి కొప్పుల ఈశ్వర్ సహకారంతో మండలంలోని మేడారం రిజర్వాయర్ నుంచి ధర్మారం డీ–83బీ కెనాల్ వరకు రూ.12.14కోట్లతో లింక్ కాలువ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ పనులను శ్రీరాజరాజేశ్వర కన్‌స్ట్రక్షన్ సంస్థ చేపట్టింది. రైతుల డిమాండ్ మేరకు సదరు సంస్థ వేగంగా పనులు పూర్తిచేసేందుకు ఎక్కువ సంఖ్యలో మిషన్లను, మ్యాన్ పవర్‌ను వినియోగిస్తోంది. కాలువ నిర్మాణంలో ముఖ్యమైన హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులు పూర్తికాగా మిగతా పనులు వేగంగా నడుస్తున్నాయి.

దాదాపు పూర్తిదశకు..

రానున్న 10రోజుల్లో మేడారం రిజర్వాయర్ నీటితో లింక్ కాలువలోకి నీటిని వదిలి ట్రయల్ రన్ చేయనున్నట్లు శ్రీరాంసాగర్‌ప్రాజెక్టు ఏఈఈ నరేశ్ తెలిపారు. లింక్ కాలువ వరకు నిర్మాణ పనులు దాదాపు పూర్తిదశకు చేరుకున్నాయి. రిజర్వాయర్ నుంచి రెండుకిలోమీటర్ల వరకు ఉన్న లింక్ కాలువ వరకు కెనాల్ నిర్మాణంతో పాటు వివిధ రకాల పనులు దాదాపు చివరి దశకు చేరుకున్నాయి. అయితే మేడారం రిజర్వాయర్ నుంచి విడుదల చేయనున్న 110 క్యూసెక్కుల నీటిని ధర్మారం గ్రామ శివారులోని డీ83బి 10.2 కిలోమీటర్ వద్ద కాలువకు అనుసంధానం చేస్తారు. దీంతో శ్రీరాంసాగర్‌ప్రాజెక్టు మల్లాపూర్ డిస్ట్రిబ్యూటర్ నుంచి డీ–83బి కాలువ ద్వారా వస్తున్న ఎస్సారెస్పీ నీటితో రిజర్వాయర్ నీరు ఈ కెనాల్‌లో అనుసంధానం కావడంతో నీటి ఉధృతిని తట్టుకునేలా లింక్ చేసిన ప్రాంతం నుంచి దాదాపు 600మీటర్లు కెనాల్‌ను వెడల్పు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పనులు శరవేగంగా నడుస్తున్నాయి. ఈ నీటితో వెల్గటూర్, ఎండపల్లి మండలాలలోని 10,500 ఎకరాల రైతులకు సాగునీరు అందిస్తుంది. ఈ పనులు పూర్తి చేసి ఈ నెల 18 తేదీలోగా ట్రయల్ రన్ చేసే పనిలో ఇంజినీరింగ్ అధికారులు నిమగ్నమయ్యారు.

ఆత్మగౌరవ సభకు తరలిన ముదిరాజ్‌లు



పెద్దపల్లి నుంచి తరలుతున్న ముదిరాజ్‌లు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆదివారం హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ముదిరాజుల ఆత్మగౌరవ సభకు వేలాదిగా ముదిరాజ్‌సంఘం నాయకులు తరలివెళ్లారు. పెద్దపల్లి సెగ్మెంట్ నుంచి 150 బస్సుల ద్వారా దాదాపు 10వేల మందిని తరలించామని మత్స్యపారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య, కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ముదిరాజ్‌లకు టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

మంథని: హైదరాబాద్‌లో జరిగిన ముదిరాజ్‌ల ఆత్మగౌరవ మహాసభకు మంథని డివిజన్ నుంచి భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని బోయిన్‌పేట, గుంజపడుగు, ముత్తారం, జిల్లలపల్లి, కమాన్‌పూర్ నుంచి తరలివెళ్లినట్లు సంఘం నాయకుడు పోతరవేణి క్రాంతి కుమార్ తెలిపారు.

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాల నుంచి ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించే ముదిరాజ్ ఆత్మ గౌరవ సభకు భారీగా తరలి వెళ్లారు. ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు జెట్టి సతీశ్‌తోపాటు, మత్స్య సహకార సంఘం సభ్యులు, యువకులు తరలి వెళ్లారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



కమాన్‌పూర్: చెక్కులు అందజేస్తున్న ఎంపీపీ లక్ష్మి



రామగిరి: చెక్కులు అందజేస్తున్న నాయకులు

కమాన్‌పూర్: మండలంలోని గుండారం గ్రామానికి చెందిన పిడుగు బీమయ్యకు రూ.20వేలు, రాసకొండ సరోజనకు రూ.25వేలు, జాలిగం స్వరూపకు రూ.26వేలు, దండె రజినీకాంత్‌కు రూ.36వేలు విలువగల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు ప్రభుత్వం నుంచి మంజూరయ్యాయి. కాగా చెక్కులను ఆదివారం ఎంపీపీ రాసకొండ లక్ష్మి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, రాసకొండ చందు, వేణు, రవి, సంపత్, బాలకృష్ణ, శేఖర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి మండలంలో..

రామగిరి: మండలంలోని లద్నాపూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఆదివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. లద్నాపూర్ గ్రామానికి చెందిన చిప్ప సత్యనారాయణకు రూ.18వేలు, కామ సాయికిరణ్ రూ.12,500, గుండ కుమార్‌కు రూ.40వేల చెక్కును సర్పంచ్ బడికల విజయ, ఎంపీటీసీ మేడగోని ఉమ అందజేశారు. బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు తుమ్మల ఆశోక్, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి బర్ల కుమార్, నాయకులు పెద్దపల్లి సంతోష్, రోడ్డ శ్రీనివాస్, వేల్పుల కుమార్ పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని: రాష్ట్రంలోని నిరుపేదల ఆరోగ్య రక్షణకు సీఎంఆర్‌ఎఫ్ అండగా ఉందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో 58 మంది లబ్ధిదారులకు రూ.48.70లక్షల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్న అనారోగ్య బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ప్రభుత్వం సాయం అందిస్తోందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీఎంకు మద్దతుగా ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. అంతర్గాం జెడ్పీటీసీ ఆముల నారాయణ, సర్పంచ్‌లు ధరణి రాజేశ్, ధర్మాజీ కృష్ణ, తుంగపిండి సతీశ్, కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, నీల పద్మ, జెట్టి జ్యోతి, ఎంపీటీసీ కొలిపాక శరణ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని రాయదండి, పెద్దంపేట గ్రామాల పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ఆదివారం ఎంపీటీసీ కొలిపాక శరణ్య వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎంపీటీసీతో పాటు బీఆర్‌ఎస్ నాయకుడు కొలిపాక మధుకర్‌రెడ్డి ఉన్నారు.

గుండ్లపల్లెలో పల్లె దవాఖానా ప్రారంభం



ప్రారంభిస్తున్న సర్పంచ్ తిరుపతిరెడ్డి

ఓదెల: మండలంలోని గుండ్లపల్లెలో ఆదివారం పల్లె దవఖానాను సర్పంచ్ పులుగు తిరుపతిరెడ్డి ప్రారంభించారు. డాక్టర్లు సంజనీష్, సౌమ్య, ఎంపీటీసీ ఆరెల్లి మొండయ్యగౌడ్, నాయకులు కొట్టె మహేందర్, దేవేందర్, వేల్పుల మల్లయ్య, సీహెచ్‌వో ఇంద్రకుమారి, ఏఎన్ఎం శ్రీమతి పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి కృషి

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నుంచి వ్యవసాయ సహకార సంఘం వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ హామీ ఇచ్చారు. తనను కలిసిన గ్రామస్తులతో ఆదివారం స్థానిక పాఠశాల వద్ద మాట్లాడారు. ప్రభుత్వం గ్రామీణ రోడ్ల నిర్మాణానికి ఎక్కువ ప్రాధాన్యం నిస్తోందని, త్వరలోనే నిధులు మంజూరు కానున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు లోక రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కొప్పుల మహేశ్, వార్డు సభ్యులు అంకూస్, పొలగాని సతీశ్, పెద్ది భరత్, నాయకులు దామోదర్‌రెడ్డి, రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, మెండె మల్లేశం, కనుకయ్య, ఆవుల ఐలయ్య, బండి రాజిరెడ్డి, సంతోష్, శ్రావన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



విద్యుత్ తీగలు చూపుతున్న రైతు

ముత్తారం: మండలంలోని మైదంబండ నుంచి పోతారం ప్రధాన రోడ్డు పక్కన విద్యుత్ తీగలు వేలాడుతున్నప్పటికీ పట్టించుకునే వారే లేరని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాల నుంచి రోడ్డుకు వచ్చేటప్పుడు కరెంట్ తీగలు తగిలి ప్రమాదం జరుగుతుందేమోనని రైతులు భయబ్రాంతులకు గురవుతున్నారు. ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని అన్నదాతలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

✦12న మండల పరిషత్ సమావేశం

సుల్తానాబాద్: ఈనెల 12న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శశికళ తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ బాలాజీరావు అధ్యక్షతన జరిగే సమావేశంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

✦రేపు మండల సర్వసభ్య సమావేశం

జూలపల్లి: మండల సర్వసభ్య సమావేశం 10న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వేణుగోపాలరావు తెలిపారు. ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి అతిథిగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఎంపీటీసీ లు, సర్పంచులు సమయానికి హాజరు కావాలని, మండలస్థాయి అధికారులు తమశాఖకు సంబంధించిన అభివృద్ధి నివేదికలతో పాల్గొనాలని ఆదేశించారు.

✦క్రియాశీల సభ్యులకు అండగా జనసేన

సుల్తానాబాద్‌రూరల్: జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న ప్రతీ కర్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని పార్టీ డివిజన్ నాయకుడు పెర్క నీరజ్ అన్నారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో పార్టీ నియోజకవర్గ క్రియాశీలక కిట్లు ఆదివారం అందించారు.

✦కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ఓదెల: మండలంలోని కొలనూర్‌లో రూ.10లక్షల వ్యయంతో కమ్యూనిటీహాళ్ల నిర్మాణాలను పెద్దపల్లి మార్కెట్ వైస్‌చైర్మన్ ఐరెడ్డి వెంకటరెడ్డి, రైతు సమన్వయసమితి డైరెక్టర్ బండారి ఐలయ్యయాదవ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. రైతుసమన్వయ సమితి మండల చైర్మన్ కావటి రాజు, ఉపసర్పంచు పాకాల సంపత్‌రెడ్డి, సంఘం అధ్యక్షుడు చినాల భూమయ్య, రమేశ్, శ్రీనివాస్, డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

✦జెడ్పీటీసీకి గీటురాయి ప్రత్యేక సంచిక బహూకరణ

యైటింక్లయిన్‌కాలనీ: జమాత్ ఇస్లామీ హింద్ గోదావరిఖని శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పాలకుర్తి జెడ్పీటీసీ కందుల సంధ్యారాణికి వైస్ ప్రెసిడెంట్ ఎండీ ఇస్మాయిల్ సభ్యులతో కలిసి మహ్మద్ ప్రవక్త గీటురాయి ప్రత్యేక సంచికను బహూకరించారు. జమాత్ ఇస్లామీ హింద్‌శాఖ ఉపాధ్యక్షుడు ఇస్మాయిల్, టీఎంఆర్‌ఈఐఎస్ కౌన్సిల్ ఐషా సిద్దిఖా, జీఐవో ఇస్లామిక్ సంస్థ సభ్యులు అతియా షుగిఫ్తా, ఉదయ్ కుమార్, సాగర్ పాల్గొన్నారు.

✦నియామకం

ధర్మారం: బీజేపీ కిసాన్‌మోర్చా ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్‌గా ధర్మారం మండలం చామనపల్లికి చెందిన తీగుళ్ల సతీశ్‌రెడ్డిని నియమించారు. నియోజకవర్గ కన్వీనర్ కస్తూరి సత్యం ఉత్తర్వులు జారీచేశారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



కరపత్రాలతో మహేశ్

రామగుండం: కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలపై పార్టీ శ్రేణులు ఇంటింటా విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లిలో కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలను ఇంటింటా తిరుగుతూ ప్రజలకు వివరించారు. పార్టీ ప్రతినిధులు సంగనవేణి శేఖర్, జక్కుల నారాయణ, సుంకరి రవి, బుర్ర వెంకటస్వామి, ఎనగంటి రాజు, పుష్పలత, లక్ష్మి, రాజమ్మ ఉన్నారు. కార్పొరేషన్ 20, 21వ డివిజన్ల పరిధిలో అప్పాసి శ్రీనివాస్, మహ్మద్ ఉస్మాన్ షరీఫ్, సిరిశెట్టి సతీశ్‌గౌడ్, సూర తార, అనిత, అక్తర్ చేశారు.

కమాన్‌పూర్ మండలంలో..

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంట, పేంచికల్‌పేట గ్రామాల్లో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ కార్డులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో ఇంటింటా పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. అనంతరం గుండారం గ్రామానికి చెందిన పలువురు యువకులు పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. సర్పంచ్‌లు కట్కం రవీందర్, ఆకుల ఓదెలు, బాద్రపు శంకర్, గుమ్మడి సతీశ్, శ్రీనివాస్, కోల సర్వాగౌడ్, పిడుగు శంకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు చిత్రపటం బహూకరణ



చిత్రపటం బహూకరిస్తున్న మహిళలు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని లింగాపూర్ మహిళలు ఆదివారం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు చిత్రపటం బహూకరించారు. గ్రామంలో విజయమ్మ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు, మహిళలకు చేయూతనిచ్చే కార్యక్రమాలపై చిత్రపటాన్ని రూపొందించి ఎమ్మెల్యేకు బహూకరించారు. బీఆర్‌ఎస్ ప్రతినిధి నిమ్మరాజుల సాగర్, మహిళలు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం పాలితం, రాగినేడు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 8:30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ సత్యనారాయణ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అవినీతి పాలనను అంతమొందిద్దాం



ప్రచారం చేస్తున్న దాసరి ఉష

పెద్దపల్లిరూరల్: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పాలకులు సాగిస్తున్న అవినీతి పాలనను అంతమొందించేందుకు ప్రజలంతా సన్నద్ధం కావాలని బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉష కోరారు. పెద్దపల్లి మండలం అందుగులపల్లిలో ఆదివారం మన ఊరు.. మన ఉష కార్యక్రమంలో భాగంగా ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. యాత్ర 50వ రోజుకు చేరిన సందర్భంగా కేక్ కట్ చేశారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు తోడు దొంగల్లా మారి ప్రజలపై ఆర్థికభారం మోపారని ఆమె ఆరోపించారు. బడుగులంతా ఏకమై బీఎస్పీకి అండగా నిలవాలన్నారు. నాయకులు శ్రావణ్, సుజాత, అనిల్, రవితేజ, అరుణ, రాహుల్, ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలే సారథులు



ప్రచారం చేస్తున్న దాసరి సతీమణి పుష్పలత

కాల్వశ్రీరాంపూర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలే సారథులని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సతీమణి పుష్పలత అన్నారు. కాల్వశ్రీరాంపూర్‌లో ఆదివారం ఇంటింటి ప్రచారంలో పాల్గొని కారుగుర్తుకు ఓటేసి మూడోసారి మనోహర్‌రెడ్డి సార్‌ను గెలిపించుకోవాలన్నారు. ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష, సర్పంచ్ ఆడెపు శ్రీదేవి, మహిళా అధ్యక్షురాలు మానస, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ లీగల్ కమిటీ ఎన్నిక

గోదావరిఖనిటౌన్: బీఆర్‌ఎస్ రామగుండం నియోజకవర్గ లీగల్ సెల్ కమిటీని ఎమ్మెల్యే కోరుకంటి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మేడ చక్రపాణి, జనరల్ సెక్రటరీగా జవ్వాజి శ్రీనివాస్, సలహాదారులుగా జాగిరి రాజయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా అచ్చె వేణు, ఉపాధ్యక్షుడు రాకం దామోదర్, చీఫ్ కోఆర్డినేటర్ ఎరుకల ప్రదీప్‌కుమార్, ఆర్గనైజర్ ముప్పు రవి, కోశాధికారిగా మహమ్మద్ ఉమర్, కోఆర్డినేటర్ లింగస్వామి, జాయింట్ సెక్రటరీ సిరిమల్ల అనిల్, ఆర్గనైజర్ గుర్రాల రాజేందర్, జాయింట్ సెక్రటరీ ప్రకాశ్, సత్యనారాయణ, సలహాదారులుగా కుమారస్వామిని ఎన్నుకున్నారు.

పీఎం మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



పెద్దపల్లిలోని జెండాకూడలిలో క్షీరాభిషేకం

పెద్దపల్లిరూరల్: పసుపుబోర్డు, కేంద్రియ గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తూ ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. పెద్దపల్లిలోని జెండా కూడలిలో ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.సురేశ్‌రెడ్డి, పర్వతాలు, పార్లమెంట్ విస్తారక్ సురేశ్, నాయకులు ఉన్నారు.

మంథని: మంథనిలోని స్థానిక ప్రధాన చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి క్షీరాభిషేకం చేశారు. పట్టణ శాఖ అధ్యక్షుడు బూడిద తిరుపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొండపాక సత్యప్రకాష్ ఉన్నారు.

గోదావరిఖనిటౌన్: ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఆదివారం క్షీరాభిషేకం చేశారు. రాష్ట్రానికి పసుపు బోర్డు, ములుగులో సమ్మక్క–సారలమ్మ కేంద్రియ గిరిజన యూనివర్సిటీని ప్రకటించిన సందర్భంగా బీజేవైఎం స్టేట్ మీడియా కన్వీనర్ విజయ్ ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన చౌరస్తాలో పీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు రామన్న, లక్ష్మీనర్సయ్య, రవీందర్, రవీందర్‌రెడ్డి, నరహరి, ధర్మపురి, రాజేశ్, మల్లేశ్, నవీన్, సుధాకర్, మధు, విశ్వేష్, రంజిత్, శ్రీనివాస్, విజయ్ పాల్గొన్నారు.

ధర్మారం: ఇందూరుకు పసుపు జాతీయ బోర్డు ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ధర్మారం మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ ధర్మారం మండల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల వేణుగోపాల్‌రెడ్డి, దళితమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కాడె సూర్యనారాయణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గుడివెనుక మోహన్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తీగుల్ల సతీశ్‌రెడ్డి, సందనవేని లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు కర్రె లక్ష్మణ్, నాయకులు శ్రీనివాస్, కుమార్, గోపాల్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, రమేశ్, నరేశ్, శ్రీనివాస్, మల్లేశం, తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

మంథని: మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బైరన్‌గడ్డ, బెస్తపల్లి గ్రామాలకు చెందిన పలువురు మహిళలు బీజేపీలో చేరారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు బోసెల్లి మౌనిక, జిల్లా అధికార ప్రతినిధి క్రాంతికుమార్ ఉన్నారు.

దాడులపై యాజమాన్యం స్పందించాలి

రామగిరి: అధికార పార్టీ నాయకులు సెక్యూరిటీ సిబ్బందిపై దాడికి పాల్పడడంపై సింగరేణి యాజమాన్యం స్పందించాలని ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు ఉడుత శంకర్, జిల్లా కార్యదర్శి బండ కిరణ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు అధికార పార్టీ నాయకుల దాడిలో గాయాలపాలైన సెక్యూరిటీ సిబ్బంది నాగయ్యను ఆయన పరామర్శించారు. సెక్యూరిటీ సిబ్బందికి అండగా నిలబడాల్సిన యాజమాన్యం రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గిందని, ఎన్ని దాడులు జరుగుతున్నా చర్యలు శూన్యమన్నారు. నాయకులు రాజ్‌కుమార్, మల్లారెడ్డి, సంపత్ ఉన్నారు.